తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

పేజీలు : 08 | శుక్రవారం 22 ఆగస్ట్ 2025

Follow :

## అమరగిరి ఐలాండ్ అభివృద్ధి పనులకు శ్రీకారం

### పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి):** సోమశిల వెల్‌నెస్,స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని అమరగిరి ఐలాండ్ అభివృద్ధి పనులకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రీకారం చుట్టనున్నారు.'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్(సాస్కి)పథకం కింద అమరగిరిలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అచ్చంపేట మండలం ఈగలపెంట వద్ద చెంచు మ్యూజియం, అరైవల్ జోన్, ప్రోమెనేడ్, రివర్ క్రూజ్ నోడ్, ఇతర పర్యాటక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.

కార్యక్రమ వివరాలు :

ఉదయం 10:00 గం. – అమరగిరి దీవిలో వెల్‌నెస్ రిట్రీట్‌కు శంకుస్థాపన.

ఉదయం 11:00 గం. –సోమశిల పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.

ఉదయం 11:45 గం. – యెంగంపల్లి తండా, పెంట్లవెల్లి మండలం, అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన.

మధ్యాహ్నం 12:15 గం. – పెంట్లవెల్లి గ్రామం %ు% మండలం వద్ద పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ రహదారి (పెంట్లవెల్లి నుండి మంచలకట్ట వరకు) శంకుస్థాపన.

మధ్యాహ్నం 12:30 గం. – యేతం గ్రామం, కోడేరు మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా వద్ద పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ రహదారి (కల్వకోలు నుండి మైలారం వరకు)శంకుస్థాపన.

మధ్యాహ్నం 01:30 గం. – యేతం గ్రామం, కోడేరు మండలం నుండి ఈగలపెంట గ్రామం, అచంపేట్ మండలం వరకు ప్రయాణం.

మధ్యాహ్నం 03:30 గం. – ఈగలపెంట గ్రామం, అచ్చంపేట మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా వద్ద చెంచు మ్యూజియం, అరైవల్ జోన్, ప్రోమెనేడ్, రివర్ క్రూజ్ నోడ్, ఇతర పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.

## ప్రజలను భాగస్వామ్యం చేయడానికి పనుల జాతర-2025

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 1 (జనంసాక్షి ):** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో మెదక్ జిల్లాలో "పనుల జాతర–2025" కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరించి అంకితభావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఈనెల 22వ తేదీన గ్రామీణ ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంబించడానికి గౌరవ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, స్థానిక శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు మరియు ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వారితో పనులు ప్రారంభించడానికి మరియు శంకుస్థాపనలు చేయడానికి నిర్ణయించామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్–ఇంజనీరింగ్, స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్), ఆర్. డబ్ల్యు, ఎస్. సమన్వయంతో "పనుల జాతర–2025" కి ఏర్పాట్లు చేశామని అన్నారు.



ఈ కార్యక్రమంలో చేయవల్సిన పనుల వివరాల గురించి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టే నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాల నిర్మాణాలకు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) ద్వారా నిర్మించే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్, సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణం (సి ఆర్ ఆర్) నిధులతో కొత్తగా చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికీ పూర్తి అయిన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలను, గ్రామీణ రహదారుల సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి వసుల ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఇందిరమ్మ మహిళా శక్తి ఉపాధి భరోసా క్రింద చేపట్టే పలు జీవనోపాధి పనులు (వ్యక్తిగత ఆస్తుల కల్పన) ముఖ్యంగా స్వయం సహాయక మహిళలకు పశువుల కొట్టాల నిర్మాణం, కోళ్ల షడ్లు నిర్మాణం, గొర్రెల షెడ్ల నిర్మాణం, కొత్త వ్యవసాయ బావుల నిర్మాణం చేపట్టడం పండ్ల తోటల పెంపకం, వానపాముల ఎరువుల తయారీ నిర్మాణం, అజోలా పిట్ల నిర్మాణం లాంటి పనుల మంజూరీ ఉత్తర్వులను సమావేశములో లబ్దిదారులకు అందించడం జరుగుతుందని ప్రతి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో వ్యక్తిగత లబ్దిదారులకు చెందిన కనీసం ఒక పని అయిన శుక్రవారం నాడు శంకుస్థాపన చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా చెప్పారు.

## కేంద్రీకృత సౌర విద్యుత్ దీపాల ఏర్పాటు

### ఎంపీ నిధుల నుంచి మంజూరు

**నంగునూరు, ఆగస్టు 21, (జనం సాక్షి) :** మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పార్లమెంటు నియోజకవర్గ నిధుల నుంచి నంగునూరు మండలానికి అయిదు కేంద్రీకృత సౌర విద్యుద్దీపాలు మంజూరయ్యాయి. మండల కేంద్రమైన నంగునూరు, రామచంద్రాపూర్, సిద్దన్నపేట, రాజగోపాల పేట ముంద్రాయి. గ్రామాలలో బిగించారు. కేంద్రీకృత సౌర విద్యుత్ దీపాల బిగింపును ఎం పీ రఘు నందన్ రావు ఫోన్ లో మండల బిజెపి నాయకుల ద్వారా పర్యవేక్షించారు. సందర్భంగా ఆయన మండల స్థాయి బిజెపి నాయకులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు సహకరిస్తానని చెప్పారు. అడగగానే కేంద్రీకృత సౌర విద్యుత్ దీపాలను మంజూరు చేసిన ఎంపీ రఘునందన్ రావు కు బీజేపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నంగునూరు



మండల శాఖ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, బీజేపీ నాయకులు పప్పు సురేందర్ రెడ్డి, తుపాకుల నరేష్, సతీశ్ గౌడ్, లవ కుమార్, రజినీకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,ఎన్న రాజు పాల్గొన్నారు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఎం పీ నిధుల నుండి మంజూరు చేసిన కేంద్రీకృత సౌర విద్యుత్ దీపాన్ని గురువారం సిద్దన్నపేట గ్రామ మహంకాళి,హనుమాన్, మాతమ్మ ఆలయల సమీపంలో ఏర్పాటు చేశారు. భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో దీనిని బిగించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆయా ఆలయాల ప్రతినిధులు,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పంగ నరసింహారెడ్డి, చిలుకల తిరుపతిరెడ్డి, అన్న రాజయ్య కత్తుల పరమేశ్వర్ రెడ్డి, బొల్లు అజయ్ దేవులపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ మహమ్మారిని నిర్మూలిద్దాం

### భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం : విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టిన మిషన్ పరివర్తన, మిషన్ శక్తి బృందం




**వనపర్తి బ్యూరో, ఆగస్టు 21 జనం సాక్షి :** మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో గురువారం చిట్యాల మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ పాఠశాలలో నాషా ముక్త్ భారత్ అభియాన్–2025 లో భాగంగా యాంటీ డ్రగ్స్, టోల్ ఫ్రీ నెంబర్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి లీల, డి హెచ్ ఈ డబ్ల్యు ఫైనాన్షియల్ లిట్రసి సుమ మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాను అమలు చేస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా యాంటీ డ్రగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి విద్యార్థులకు వివరించారు. అదే విధంగా సుమ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రేసీ సుమ, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి లీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.70 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం

### నేడు మునిపల్లి మండలానికి రానున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

### మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి



**సంగారెడ్డి, ఆగస్టు 21( జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం, మునిపల్లి మండలంలో రూ.70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శ్రీకారం చుట్టనున్నారు. మునిపల్లి మండలంలోని బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో రూ.2.20 కోట్లతో ఆదనపు తరగతి గదులు , ప్రహరీ గోడ నిర్మాణం, రూ.43 లక్షలతో కళాశాలలో మౌళిక సదుపాయాలు, రూ.98 లక్షలతో మునిపల్లి–ఖమ్మంపల్లి బి.టి. రోడ్డు నిర్మాణం, రూ.1.24 కోట్లతో మునిపల్లి మోడల్ మోడల్ పాఠశాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, రూ.34.50 లక్షలతో యస్.సి. బాయ్స్ హాస్టల్ మునిపల్లిలో పలు అభివృద్ధి పనులు, రూ.1.96 కోట్లతో మునిపల్లి–చందాపూర్ బి.టి.రోడ్డు నిర్మాణ పనులు, రూ.1.26 కోట్లతో పి.డబ్ల్యుడి రోడ్డు – తక్కెడల్లి బి.టి. రోడ్డు నిర్మాణం పనులు, రూ.57.50 లక్షలతో కె.జి.బి.వి. తాటిపల్లి లో మౌళిక సదుపాయాలు, రూ.37 లక్షలతో నిర్మించిన వంటశాల, ఇతర మరమ్మత్తులకు ప్రారంభోత్సవం, రూ.42 కోట్లతో తాటిపల్లి–మక్తక్యాసారం డబల్ రోడ్డు నిర్మాణ పనులు, రూ.17 కోట్లతో గార్లపల్లిలో హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పనులు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ప్రారంభిస్తారని రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్ తెలిపారు.

# విద్యార్థులకు స్వయంగా గణితం బోధించిన

- బాలికలు విద్యాభివృద్ధిలో ముందుండాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



బిజినపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మొదటగా పాఠశాల భవనం, తరగతి గదులు, ప్రాంగణం, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించారు. విద్యార్థులు ఎంతమంది తరగతులకు హాజరయ్యారో, ఉపాధ్యాయుల హాజరు పరిస్థితి ఎలా ఉందో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందిస్తున్న బోధన నాణ్యత, మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్ల వాడకం, తాగునీటి సౌకర్యం వంటి అంశాలపై సవివరంగా ఆరా తీశారు. ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ బాదావత్ సంతోష్ సంభాషణ జరిపారు. విద్యార్థులకు జిల్లా కలెక్టర్ స్వయంగా గణిత సబ్జెక్టులో పాఠం బోధిస్తూ, వారి అర్థం చేసుకునే స్థాయిని, నేర్చుకునే సామర్థ్యాలను పరిశీలించారు. గణిత సబ్జెక్టుల్లో కష్టమైన ప్రశ్నలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరిస్తూ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేలా కలెక్టర్ బాలికలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా చదువుకోవాలని, పరీక్షల సమయంలో ధైర్యంగా రాయాలని సూచించారు. పాఠశాల విద్య నాణ్యత మెరుగుపడటమే కాకుండా, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. బాలికలు విద్యాభివృద్ధిలో ముందుండాలి. విద్య ద్వారానే భవి ష్యత్తు మెరుగవుతుంది. చదువుతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొం దించుకోవాలి. పరీక్షల్లో ధైర్యంగా రాయండి, ఉపాధ్యాయులు చెప్పే విషయా లను శ్రద్ధగా వినండి అని సూచించారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడా నికి సృజనాత్మక పద్ధతుల్లో బోధన చేయాలని, ఉపాధ్యాయులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ముఖ్యంగా గణితంలో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆక స్మిక తనిఖీతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. తమతో కలెక్టర్ నేరుగా గణితం బోధించడం ప్రత్యేక అనుభవమని పలువురు విద్యార్థినిలు పేర్కొన్నారు.

# ఉమ్మడి గోపాల్ పేట్ మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే



**రేవల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి) :** వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ఉమ్మడి గోపాల్ పేట్ మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ఆయా గ్రామాలలో నిర్మాణం పూర్తయిన గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలలను ఆయన ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12:00 గంటలకు గోపాల్ పేట్ మండలంలోని బుద్ధారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 01:00 గంటలకు చాకల్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు.

**రేవల్లి మండలంలో:** రేవల్లి మండలంలోని తల్పునూరు తండాలో మధ్యాహ్నం 01:30 నిమిషాలకు నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 01:45కు రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం బండరావి పాకుల గ్రామంలో 02:15 నిమిషాలకు నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తారు.

**ఏదుల మండలంలో :** ఏదుల మండల కేంద్రంలో 02:45 నిమిషాలకు నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 03:00 గంటలకు ఏదుల మండలం చెన్నారం గ్రామంలో నూతన ంగా నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 03.15 నిమిషాలకు చెన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగ న్వాడి భవన (2) నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 03:30 నిమిషాలకు రేవల్లి మం డలం కేశంపేట గేటు వద్ద ఆర్అండ్‌బీ రోడ్డు పై నూతనంగా నిర్మిం చను న్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. కావున ఇట్టి కార్యక్ర మాల కు ఆయామండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.

## జర్నలిస్ట్‌ల సమస్యలు పరిష్కరించండి

- డిపిఆర్ఓ సీతారాంను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్



**వనపర్తి బ్యూరో ఆగస్టు 21 (జనంసాక్షి):** వనపర్తి బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ ఎన్నికైన గజరాజుల తిరుమలేష్, మొదటిసారిగా డిపిఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించి,సీతారాంని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులో ఉన్నటువంటి సమస్యలు అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డు, ఉచిత బస్ సౌకర్యం, ఇళ్ల స్థలాల కేటాయింపు, తదితర అంశాల పైన చర్చించి త్వరగా మీ పరిధిలో ఉన్నటువంటి అంశాలను పరిష్కరించాలని కోరారు.

## పెద్ద చెరువు కట్టకు మరమ్మత్తులు

### చేయించిన అధికారులు



**చిలప్ చేడ్,21ఆగస్టు (జనంసాక్షి):** మండలంలోని గౌతపూర్ గ్రామానికి చెందిన పెద్ద చెరువు కట్ట భారీ వర్షాల కారణంగా కుంగిన కట్ట భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు సందర్శించి తగిన మరమ్మత్తులు చేయిస్తామన్న అధికారులు తక్షణమే స్పందించి కృంగిన పెద్ద చెరువు కట్టకు మోరం పోసి మరమ్మతులు చేయించిన ఇరిగేషన్ అధికారులు ఏఈ హరీష్ రెడ్డి,స్థానిక తహసిల్దార్ సహదేవ్, ఆర్ఐ సునీల్, తాజామాజా సర్పంచ్ స్వరూప విట్టల్, రెవెన్యూ సిబ్బంది ప్రవీణ్,సంబంధిత అధికారులు ఉన్నారు.

## పేదలకు అండ సీఎం సహాయనిధి పథకం



**తూప్రాన్ ఆగస్టు 21 (జనంసాక్షి):** పేదలకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి పథకమని పిఎసిఎస్ డైరెక్టర్ జావిద్ భాష తెలిపారు మనోహరాబాద్ గ్రామానికి చెందిన మాసనూరి కృష్ణ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 54,000 చెక్కును మహిపాల్ రెడ్డి గారి కృషితో ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడాలి. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగమని అన్నారు ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ డైరెక్టర్ జావిద్ పాషా, శంకర్, వెంకట్ రెడ్డి, నితిన్ రెడ్డి ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను వ్యవసాయ సాగుకు

### మాత్రమే వినియోగించాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**బిజినేపల్లి ఆగస్టు 21 (జనంసాక్షి):** బిజినపల్లి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ వ్యవసాయ క్రిమిసం హారక మందుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదా వత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, సేల్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే రైతులు వినియోగిం చుకోవాలని ఆయన తెలిపారు రైతులు భూమి ప్రకారమే ఎరువులు వాడాలని, అధిక వాడకం వల్ల నేలా సాంద్రత దెబ్బతింటుందని కలెక్టర్ సూచించారు. ఎరువుల విక్రయాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల అందించాలని సూచించారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- ఊర్కొండ ఎస్సై కృష్ణదేవ



**ఊర్కొండ ఆగస్టు 21, (జనంసాక్షి):** వినాయక చవితి, మిలద్ - ఉన్ - నబీ పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ అన్నారు.గురువారం రోజు ఊర్కొండ మండల పోలీస్టేషన్ లో మత పెద్దలతో , యువకులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణదేవ మాట్లాడుతూ పోలీస్ శాఖకు అందరు సహకరించాలి డీజే కు అనుమతి ఇవ్వడం లేదని పాతకాలంలో ఎలా అయితే వినాయక చవితి పండుగ జరుపుకున్నారో అదే విధంగా అందరూ ఈసారి కూడా సాంస్కృతి సంప్రదాయాలతో ఈ కార్యక్రమం జరుపుకోవాలని సూచించారు .రెండు పండుగలు ఒకే రోజు ఉన్నందున సహకరించాలని కోరారు .ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా మీరు అందరూ కలిసి సామరస్యంగా ఈ పండుగలను జరుపుకోవాలని కోరారు.డీజే లకు అనుమతి లేదని అలాగే వినాయకుని ఏర్పాటు చేయాలంటే అనుమతి తప్పనిసరని ప్రజలకు వాహనాదారులకు స్కూల్ , పిల్లలకు, హాస్పిటల్స్ కు అంబులెన్స్ కు దారిని ఇవ్వాలని సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ వినాయక చవితి జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బందికరంగా ఉండకూడదని మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసేటప్పుడు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకొని ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకోవాలని తెలిపారు.ఎక్కడ ఎలాంటి మండపాలు ఏర్పాటు చేసినా అలాగే హిందూ ,ముస్లిం కలిసి రానున్న వినాయక చవితి పండుగ ,మిలాద్-ఉన్-నబి పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మ్యాకల శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## నేడు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్

- మార్వాడి గోబ్యాక్ తెలంగాణ బంద్‌కు మద్దతు



**మక్తల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** ఓయూ జెఎసి తెలంగాణ రాష్ట్ర బంధు పిలుపుమేరకు ఆల్ మర్చంట్ అసోసియేషన్ వర్తక వ్యాపార సంఘం బందుకు మద్దతు తెలుపుతూ శుక్రవారం వ్యాపార సంస్థలు బందుకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మార్వాడి వ్యాపారస్తులు గో బ్యాక్ నినాదంతో అందరూ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంధు చేయాలని, మన ముందు తరాలకు వీరి నుంచి నష్టం రాకుండా మన ప్రాంతం, మన ప్రజలు, మన వ్యాపారం అనే నినాదంతో మన ముందు భవిష్యత్తు తరాలకు కూడా మేలుకొలుపు ఉండాలని ఐక్యతతో దుకాణాలు బందు పాటించి మద్దతు తెలిపాలని అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. వర్తక వ్యాపారులు, కిరణ జనరల్ స్టోర్ వ్యాపారస్తులు, వస్త్ర రెడీమేడ్ వ్యాపారస్తులు మెకానిక్, ఆటోమొబైల్, ఫర్టిలైజర్స్ మొబైల్ షాప్, తదితర వ్యాపారుల సంఘాలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ మర్చంట్ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, ఉండేకోడ్ రవికుమార్, సత్యనారాయణ, మారుతి రఘు, యన్. శ్రీనివాస్, బిలకంటి శ్రీనివాస్, మెకానిక్ రాము, అన్ని సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనకు హాజరైన
## మాజీ ఎమ్మెల్యే,కలెక్టర్ దంపతులు



**నర్వ ఆగస్టు 21(జనంసాక్షి):** నర్వ మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలో గురువారం ఉదయం 11 గంటలకు,బొడ్రాయి నవగ్రహాలు జంట నాగుల ప్రతిష్టాపనలు చేశారు.ఇట్టి కార్యక్రమానికి డిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గ్రామస్తుల అవగాహన మేరకు ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యారు,ఇదే గ్రామానికి చెందిన ప్రస్తుత రంగారెడ్డి జిల్లా కలెక్టర్,సి నారాయణ రెడ్డి మనిషా దంపతులు బొడ్రాయి ప్రతిష్టాపనకు వచ్చి టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు.ఎన్నో సంవత్సరాల క్రితం మన పెద్దలు బొడ్రాయి ప్రతిష్టాపన చేసి ఉంటారని మళ్లీ ఈనాడు స్థాపన చేసుకుంటున్నందుకు ఆనందంగా సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో అందరూ ఇలాగే కలిసిమెలిసి ఉండాలని తెలిపారు.ఇట్టి కార్యక్ర మానికి ముఖ్యల్ కాంగ్రెస్ నాయకులు వాకిటి శేషగిరి నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నయ్య సాగర్,కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై
## అవగాహన కలిగి ఉండాలి




**మక్తల్, ఆగస్టు 21 (జనంసాక్షి) :** గురువారం రోజు ఉట్కూరు మండలంలోని చిన్నపొర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే తమకు తెలిసిన వాళ్ళు గా, సొంతంగా ఉండి అమ్మాయిలను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు, చెనప్ప, జ్యోతి, కవిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహానికి స్థల ఏర్పాటుకు వినతి

**అమరచింత ఆగస్టు 21(జనంసాక్షి):** గురువారం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని మండల తహసిల్దార్ రవికుమార్ కు గురువారం చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని సమర్పించారు. అమరచింత పట్టణ శివారులోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టాపనకై మంత్రి వాకిటి శ్రీహరి ఇచ్చిన ఆదేశంతో ఆ స్థలంలో విగ్రహ ప్రతిష్టాపనకు పర్మిషన్ ఇచ్చుటకు ఆదేశాలు జారీ చేయాలని తహసిల్దార్‌కు కమిటీ సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు దేవర్ల సురేష్, ప్రధాన కార్యదర్శి చెన్నం శెట్టి దామోదర్, కార్యదర్శులు భరత్, కమిటీ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, హర్ష శ్రీను, కమిటీ ఇన్చార్జి వినోద్ కుమార్, యూత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బీచుపల్లి ఆధ్వర్యంలో విజయవంతం



**మానవపాడు, ఆగస్టు 21 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం. ఎర్రవల్లి మండల కేంద్రంలోని, త్రైత సిద్దాంత ప్రబోధ సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎర్రవల్లిలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బీచుపల్లి ఆధ్వర్యంలో, వైభవంగా శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయంగా చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంను బీచుపల్లి, సిమెంట్ వెంకటేష్, మన్నెమ్మ, పూల పుష్ప, పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీచుపల్లి ఇంటి వద్ద వేదిక నిర్మించి శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున శ్రీకృష్ణ ప్రతిమను కొలువు తీర్చి శ్రీకృష్ణ భగవాన్ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం నుండి సాయంత్రం 5 గంటల వరకు ఊరేగింపు భక్తుల కోలాటాలతో, సన్నాయిలతో, భగవద్గీత శ్లోకా నినాదాలతో జయ జయ ధ్వానాలు మధ్య ఊరేగింపు జరిగింది. బీచుపల్లి సిమెంట్ వెంకటేష్, మన్నెమ్మ, పూల పుష్ప, ముఖ్య అతిథులుగా పాల్గొని పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవుడే మనిషిగా అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాం అని, అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలని ఊరిలోని వారందరికీ తెలియపరచుటకు ఈ ఊరేగింపు చేస్తున్నామని త్రైత సిద్ధాంతం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బీచుపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవ సమితి తక్కశిల అధ్యక్షుడు వెంకట్రాముడు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

- ఎస్సై కే శ్రీనివాసులు



**బిజినేపల్లి ఆగస్టు 21 (జనంసాక్షి):** మండల కేంద్రంతో పాటు గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై కే శ్రీనివాసులు సూచించారు గురువారం మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ ఆవరణంలో మండలంలోని అన్ని గ్రామాల వినాయకులను ప్రతిష్టించే నిర్వాహకులకు సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పోలీస్ పర్మిషన్ ఆన్లైన్లో తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాల దగ్గర అమర్చుకునే విద్యుత్ దీపాలకు విద్యుత్ అధికారులతో పర్మిషన్ తీసుకుని ఎలక్ట్రిషన్ తోనే విద్యుత్ మరమ్మత్తులు చేయించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలను మండపాలకు తీసుకువచ్చేటప్పుడు డీ జే లు పెట్టరాదు అన్నారు అదేవిధంగా నిమజ్జనం రోజు కూడా డీజేలకు అనుమతి లేదని అన్నారు. మంట పాల ఏర్పాటు చేసుకునేటప్పుడు పర్మిషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేటప్పుడే నిమజ్జనం ఎన్ని రోజులలో చేస్తారో కూడా దరఖాస్తులు పొందుపరచాలని ఆయన తెలిపారు. మండపాల దగ్గర అసాంఘిక కార్యకలాపాలకు పాలు పడకుండా ఇద్దరు ముగ్గురు కచ్చితంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలో 9 రోజులలో అన్ని విగ్రహాలు నిమజ్జనం కావాలని లేనిచో తొమ్మిది రోజులు దాటితే నిర్వాహకుల పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక వేడుకలను 9 రోజులపాటు, నిమజ్జనంలో కూడా ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఆన్లైన్లో పర్మిషన్ తీసుకున్న ప్రతి ఒక్క మండపానికి, నిమజ్జనానికి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆయన తెలిపారు అదేవిధంగా నిర్వాహకులు కూడా పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తిరుపతయ్య, రఘుబాబు వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రజా సమస్యల పరిశీలన

- హాజరైన ఆవుల రాజిరెడ్డి



**శివ్వంపేట ఆగస్ట్ 21 (జనంసాక్షి):** నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పల్లెల్లో ప్రజా సమస్యల పరిశీలన అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే గురువారం శివ్వంపేట మండలం గోమారం గ్రామంలోని ఎస్సి, బిసి కాలనీలల్లో పర్యటించి గ్రామస్తులతో రాజిరెడ్డి కూలంకషంగా మాట్లాడి వారి సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి సబ్ ప్లాన్ అలాగే ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా మంత్రి సహకారంతో సుమారుగా 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తానని రాజిరెడ్డి హామీ ఇచ్చారు. అదే విధంగా గోమారం గ్రామంలో ప్రత్యేకంగా కేటాయించిన 45 ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి నిధులు వెంటనే విడుదల చెయ్యాలని సంబంధిత శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఈ గ్రామానికి అదనపు ఇండ్లను మంజూరు చేయించి గోమారం గ్రామాన్ని మోడల్ గ్రామం గా తీర్చిదిదుతమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నేటి నుండి గ్రామాల్లో పనుల జాతర

- ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య



**ఉర్కొండ ఆగస్టు 21, (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం పంచాయ తీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈనెల 22 నుండి పనుల జాతర 2025 ను ప్రతి ష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య తెలియ జేశారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశముల మేరకు మండల పరిధిలో గల 16 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, మేట్స్‌తో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు . గ్రామా ల్లో నేటినుంచి పంచాయతీ రాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా, జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇదివరకే పనులు చేపట్టి పూర్తి చేసిన వాటిని ప్రజావసరాల ఉపయోగంలోకి తెచ్చుటకు ప్రారం భించడం, క్రొత్తగా చేపట్టబోయే పనులకు శంఖు స్థాపనలు చేయు టకు, అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించుటకు, ఈ పనులపై ప్రజలకు అవగాహన కల్పించుటకు, ఈ గ్రామ సభల్లో అన్ని గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు ఖచ్చితంగా పాల్గొనుటకు సూచనలు చేయడం జరిగిందని ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. ఈ సమావే శంలో నర్సింహా(ఏపీఓ), ఏఈ పంచాయతీరాజ్ మహేందర్, రోహిత్, ఏఈ మిషన్ భగీరథ ఏఈజగన్‌లాల్, ఈ.సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది

# పనితీరును సమర్థవంతంగా నిర్వహించాలి

• జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 21 (జనంసాక్షి):** జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది పనితీరును సమర్థవంతంగా మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ ఆసుపత్రులు, పీ.హెచ్.సీల పనితీరుపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని అత్యంత ప్రాధాన్యతనిస్తోందని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ మంది ఓపి రోగులు ప్రయోజనం పొందేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది అందరూ తమ హాజరు నమోదు బయోమెట్రిక్ ద్వారా చేయాలని,ఈ నెలాఖరుకు అన్ని రిజిస్ట్రేషన్లు ఎన్రోల్ చేసి సెప్టెంబర్ 1వ తేదీ నుండి ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ ద్వారా తమ హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రతి వారం రెండు సార్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్షేత్ర స్థాయిలో సందర్శించాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటన సమయంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు హై రిస్క్ రోగులతో సంప్రదించి వారికి తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆశ, ఏఎన్ఎంలు హై రిస్క్ రోగులను గుర్తించి వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచేందుకు అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుని సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు .ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, ప్రోగ్రామ్ ఆఫీసర్ సంధ్య రాణి, మెడికల్ ఆఫీసర్స్, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

## కరువు నేలలో పైకి ఏగబాకుతున్న నీరులి

• మోటర్ వేయకుండానే 3ఎకరాలు పారుతున్న వైనంలి
• వింతగా చూస్తున్న పాలమూరు జనంలి



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 21 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా కేం ద్రానికి సమీపంలోని అప్పన్నపల్లి లో బోరుబావి నుంచి ఎలాంటి విద్యుత్ సహా యం లేకుండా మోటార్ వేయకుండానే నీరు ఉబికి వస్తోంది.మోటార్ ఆన్ చేయ కుండానే తన పంటపొలంలో ఉన్న వ్యవసాయ బోరుబావి నుంచి నీరు వస్తోందని అచ్చి రెడ్డి అనే రైతు తెలుపారు. గతంలో తమ పోలంలో చుక్క నీరు కూడ లేక పోవడంతో 320 ఫీట్ల వరకు బోర్ డ్రిల్లింగ్ వేసామని అయిన కూడ కొంతసేపు నడిచి బంద్ అయ్యేదని కాని అధిక వర్షాల కారణం భూగర్భంలో నీటి మట్టం పెరిగి బోరు నుంచి నీరు నిరంతరంగా ఉబికి వస్తోందని రైతు అచ్చి రెడ్డి తెల్పారు . ఈ నీరు కనీసం మూడు ఎకరాల వరి పోలానికి పారుతుందని అన్నారు. ఈ ఘటన స్థానిక రైతులతో పాటు మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గతంలో కనీసం తాగడానికి కూడ నీరు దొరకని పాల మూరులో నీరు ఉబికి రావడం ప్రజలకు సంతోషాన్ని కలిగిస్తుంది.

## యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు కృష్ణ బార్డర్‌లో చెక్ పోస్ట్ ఏర్పాటు

• ఎస్ ఎమ్ నవీద్



**కృష్ణ, ఆగస్టు 21 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు నారాయణపేట, కృష్ణ మండలం పరిధిలోని కర్ణాటక బోర్డర్ లో కృష్ణ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగద్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకుంటున్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. ఎమ్ ఎవో, కృష్ణ మండలం తాసిల్దార్ లతో కలిసి కృష్ణ చెక్ పోస్ట్ లను తనిఖీ చేశారు.

## శని అమావాస్యకు మాందాపూర్ శనీశ్వరాలయం ముస్తాబు

• భారీ సంఖ్యలో హాజరుకానున్న భక్తులు
• ప్రధాన అర్చకులు పరమేశ్వర్ స్వామి



**కొండాపూర్ఆగస్టు 21 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మాందాపూర్ గ్రామంలోని శనీశ్వరాలయం శని అమావాస్య పూజలకు సిద్ధం చేసినట్లు ప్రధాన అర్చకులు పరమేశ్వర స్వామి తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ..శ్రావణమాసం చివరి రోజు శనివారం అమావాస్య కలిసి రావడ ంతో ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరు అవుతారని భక్తుల కోసం అన్ని ఏర్పా ట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 23వ తేదీన శనివారం అమావాస్య కలిసి రావడంతో ఈ ప్రత్యేకమైన రోజును పురస్కరించుకొని కొండాపూర్ మండల పరిధిలోని మాదాపూర్ గ్రామ శివారులో గల శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామ న్నారు. ఈ పూజలలో భక్తులు పాల్గొని శని దేవునికి నువ్వుల నూనెతో తైలాభిషేకం.శని నివారణ పూజలు చేస్తే భక్తులకు శని నుండి విముక్తి లభిస్తుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రధాన అర్చకులు పరమేశ్వర్ స్వామి తెలిపారు.

## మండల స్థాయి క్రీడల నిర్వాహక సమావేశం



**చిలప్ చేడ్,21ఆగస్టు (జనంసాక్షి):-** మండల స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య ఎంఈవో అధ్యక్షతన మండల స్థాయి క్రీడలు నిర్వహించడం జరుగుతుంది. తేది 28-08-2025 నుండి 30-08-2025 వరకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈవో పి. విఠల్ అన్నారు.ఈ క్రీడలు అండర్ 14,17 బాలబాలికలకు నిర్వహించడం జరుగుతుంది.

ఈ క్రీడల నిర్వహణ తేదీలు
28-08-2025 గురువారం ఖో-ఖో.
29 -08-2025 శుక్రవారం కబడ్డీ .
30-08-2025 శనివారం వాలీబాల్ .

క్రీడా స్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్కుల్ క్రీడా మైదానంలో పోటీలు నిర్వహించబడును . చిలప్ చేడ్ మండలంలోని పాఠశాల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో జరిగే క్రీడలకు పంపియడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులందరూ ఈ క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి విఠల్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల పీఈటీలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందజేస్తాము

• తాసిల్దార్ సహదేవ్
• మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్



**చిలప్ చేడ్,21ఆగస్టు (జనంసాక్షి) :-** రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని వారికి అవసరమైన మేరకు యూరియాను సరిపడా అందజేస్తామని చిలప్ చేడ్ తహశీల్దార్ సహదేవ్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసే విలేకరులతో మాట్లాడుతూ. మండల వ్యాప్తంగా 12,882 ఎకరాల్లో వరి పంట అలాగే వివిధ రకాల పంటలు రైతులు సాగు చేస్తున్నా రు, అందుకోసం 728 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు 444 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్టు తెలిపారు. త్వరలోనే 284 మెట్రిక్ టన్నులకుపైగా యూరియా మన మండలానికి రాను న్నదని రైతులు యూరి యా కొరకు ఎటువంటి ఇబ్బంది పడరా దని సూచించారు. రైతులకు అవసరమైనంత మేరకు యూరి యా ఎరువులను అంద జేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్, ఎంపీడీవో ప్రశాంత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

- ఎంఈఓ శంకర్

**సదాశివపేట ఆగస్ట్ 21(జనంసాక్షి):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈఓ శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని రహమత్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక నెంబర్ 3 పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని తరగతి వారీగా విద్యార్థుల సబ్జెక్టులను పరిశీలించి, మధ్యాహ్న భోజనం వండే వంటశాలను, పరిసరాలను ఎం ఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లా డుతూ మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు వడ్డించాలని, వారానికి మూడుసార్లు గుడ్లు అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరుల ను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**వెల్దండ ఆగస్టు 21 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో కెఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో మండల కేంద్రం చెందిన హోటల్ యాదగిరి గారి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి,మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం, మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, ఆమనగల్ మున్సిపాలి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్,యూత్ వింగ్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, నాయకులు పోలే అశోక్, జోగయ్య, జంగిలి ప్రసాద్, సిర్సనగండ్ల శేఖర్,ఈదులపల్లి శ్రీనివాసులు,రఘు, జగన్,శ్రీనివాసులు, ప్రవీణ్,ప్రభాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవాని మాత మండలి దీక్షలు ప్రారంభం

• 41 రోజుల పాటు కొనసాగనున్న దీక్షలు



**నిజాంపేట్ ఆగస్టు 21 (జనంసాక్షి) :** నిజాంపేట్ మండలంలోని బల్కంచెల్క తాండ పరిధిలోని శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి భవాని శ్రీ సేవాలాల్ మహారాజ్ మహా మందిరంలో గురువారం నుండి భవాని మాత మాల ధారణ మండల దీక్షలు ప్రారంభమైనాయి. వివిధ తాండల నుంచి తండోపతం డాలుగా వచ్చి మాల ధారణ స్వీకరించారు సుమారు 95 మంది భక్తులు శ్రీ కొండాపూర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ చేతుల మీద భక్తులకు మాల ధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ మాట్లా డుతూ భవాని మాత మాల ధరించిన ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవల న్నారు.ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు మూడ్ కిషన్ ఆలయంలో వచ్చిన వారందరికీ ఉచిత బట్టలు మాల ధారణ ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మాల ధరించిన ప్రతి ఒక్కరికి ఆలయం తరపున ఉచితంగా దుస్తులు పంపిణీ చేస్తున్నారు.

# పంటల దిగుబడికి నానో యూరియా వాడండి

• మండల వ్యవసాయ అధికారిని అనిత రెడ్డి



**సంగారెడ్డి, ఆగస్టు 21 (జనంసాక్షి) :** పంటల దిగుబడికి నానో యూరియా వాడాలని మండల వ్యవసాయ అధికారిని అనిత రెడ్డి అన్నారు. గురువారం మునిపల్లి మండలంలోని పెద్ద లోని గ్రామంలో రైతుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర లీటరు నానో యూరియా ఒక బస్తా యూరియా తో సమానమని అన్నారు. పంటల దిగుబడిలో 8 శాతం అధికంగా వచ్చే అవకాశముందని తెలిపారు. ప్రత్యామ్నాయంగా లిక్విడ్ రూపం లో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందని పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందన్నారు. నానో యూరియా చిన్న డబ్బాల్లో ఉంటుంది కాబట్టి ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు పత్తి, పెసర,మినుము మరియు చెఱకు పొలాలలో నీరు ఎక్కువగా నిల్వ ఉండటం కారణంగా ఎరువుల ను పై పాటుగా వేయటం కంటే స్ప్రే రూపంలో పిచికారి చేయడం ద్వారా పంట కు లాభం చేకూరుతుందని అన్నారు. అధిక వర్షాల వలన నేలలో నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం మూలాన మొక్క ఎరువులను గ్రహించుకోలేదు కావున పై పాటగా పిచికారీ చేయడం వలన ఎరువులను గ్రహించుకునే సామర్థ్యం పెరుగుతుందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పది రోజుల్లో 1500 మెట్రిక్ టన్నుల యూరియా : ఏవో లావణ్య



**శివ్వంపేట ఆగస్ట్ 21 (జనంసాక్షి):** ఇప్పటి వరకు ఆగస్టు మాసం అవసరం మేరకు ఎరు వుల సరఫరా చేయడం జరిగిందని ఎలాంటి ఎరువుల కొరత లేకపోయిన సెప్టెంబర్ మాసంలో కొనుగో లు చెయ్య వలసిన యూరియాను రైతులు ఇప్పు డే కొనుగోలు చేయడం వల్ల ఎరు వుల దుకాణాల వద్ద రద్దీ ఏర్పడుతుందని మండల వ్యవసా య శాఖ అధికారి లావణ్య గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో రాబోవు 10 రోజుల్లో సుమారు1500 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుందని, రైతులు ఆందోళన చెంద వలసిన అవసరం లేదన్నారు. సెప్టెంబర్ మాసానికి సరిపడా 4000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు కూడా రాష్ట్ర వ్యవసా య శాఖ అధికారులు హామీ ఇచ్చిన నేపథ్యంలో రైతులు చిరు పొట్ట దశ లో వేసే ఎరువులు సెప్టెంబర్ లోనే కొనుగోలు చేయాలని రైతులకు ఆమె విజ్ఞప్తి చేశారు. రైతులు అవసరం మేరకు తగిన సమయంలో తగిన మోతాదులో మాత్రమే ఎరువులు కొను గోలు చేయాలని కృత్రి మ కొరత ఉందని వదంతులు నమ్మవద్దని లావణ్యహిత బోధ చేశా రు. అందరి రైతుల అవసరానికి తగ్గట్టుగా, వ్యవసాయ శాఖ దశల వారీగా ఎరువులు అందుబాటులో తప్పకుండా ఉంచుతోందని స మస్త రైతులకు తెలియజేయడం జరుగుతుందని ఏవో పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీ శివాలయ 15వ వార్షిక మహోత్సవం



**సదాశివపేట ఆగస్ట్ 21 (జనంసాక్షి):** పట్టణంలోని కోహీర్ గొని లోని శ్రీ శివాలయం 15 వ వార్షిక మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఉదయము స్వామి వారి సుప్రభాత సేవ తదుపరి మహాగణపతి, మహాగౌరీ స్వస్తి పుణ్యాహవా చనం, ఆవాహిత మంటపదేవత, రుద్ర స్వాకార హవనము, రుద్రాభి షేకము తదుపరి ఈ సంవత్సరము ప్రప్రథమంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు దేవా లయ కమిటీ సభ్యులు తెలియజేశారు. దేవాలయం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఈ సంవత్సరము విశేషంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఎం తో ఆనందాన్ని కలిగించిందని భక్తులు తమ సంతోషాన్ని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు ,మహిళలు, భక్తులు పాల్గొని ఆదిదంపతుల ఆశీస్సులు పొంది మహా ప్రసాదం స్వీకరించారు.

## ఘనంగా పెద్దమ్మ, పోచమ్మ దేవతలకు ముదిరాజుల బోనాలు



**చేర్యాల ఆగస్టు 21 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలో ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ పోచమ్మ దేవతలకు బోనాలు గురువారం ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ముదిరాజ్ కుల స్తులు తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజ లు నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొని ఆలయానికి వెళ్లి అమ్మవార్లకు సమర్పిం చారు. ఈ వేడుకలో డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురా జుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఈ డబ్ల్యూ ఎస్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

• న్యాల్ కల్ మండల "రెడ్డి జాగృతి" సంఘం అధ్యక్షుడు డిమాండ్



**న్యాల్ కల్, ఆగస్టు 21, (జనంసాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన రెడ్డిల అభ్యున్నతి కో సం జాతీయ స్థాయిలో ఈ డబ్ల్యూ ఎస్ ప్రత్యేకంగా కమిషన్, కా ర్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని మండల "రెడ్డి జాగృతి" సంఘ ం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిరు పేదలైన రెడ్డిల అభ్యున్నతి కోసం ఈ నెల 18, 19న రెండు రోజులు, 36 గంటల పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద.. "హలో రెడ్డి చలో ఢిల్లీ - రెడ్డి జాగృతి" కార్యక్రమంలో భాగంగా దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా రెడ్డి అభ్యున్నతికి కమిషన్, కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

## గురుపీఠంలో భక్తుల పూజలు



**శివ్వంపేట ఆగస్ట్ 21 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం గూడూర్ లోని శ్రీ గురుపీఠం లో కొలువైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో మూల మూర్తులను గురువారం జిల్లాలోని ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పీఠంలో దేవతామూర్తులను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లకు భక్తులు అభిషేకాలు, అర్చనలు చేపట్టి, గురుదేవుల ఆశీస్సులు పొందారు. దత్తాత్రేయ మహాస్వామి, సాయిబాబా దేవతల యొక్క ఆశీర్వాదాలు ఎల్లవేళలా భక్తులకు ఉంటాయని, వారికి, వారి కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు లభించాలని భక్తులందరి పక్షాన శ్రీ గురుపీఠం దేవతామూర్తులను వేడుకున్నట్లు ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగొని శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, జిన్నారం పెద్దగొని శ్రీనివాస్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్, బల్కం పేట భాస్కర్, పీఠం పూజారులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## బిజెపి కమిటీలో చేర్యాల, కొమురవెల్లి నాయకులకు ప్రధాన పోస్టులు

**చేర్యాల ఆగస్టు 21 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ కమిటీలో చేర్యాల,కొమురవెల్లి బిజెపి నాయకులకు ప్రధాన పోస్టులు లభించాయి. కొమురవెల్లి మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా దండ్యాల లక్ష్మారెడ్డి, చేర్యాల మండలం నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోకల ఉమారాణి, జిల్లా కార్యదర్శిగా కాశెట్టి పాండులు ఎన్నికయ్యారు. రెండు మండలాల నుండి ప్రధాన జిల్లా పోస్టులకు ఎన్నిక కావడంతో ఎన్నికైన వారికి పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు హార్దిక శు భాకాంక్షలు తెలిపారు.

## పారిశుధ్యం పై పంచాయతీ అధికారుల దృష్టి



**న్యాల్ కల్, ఆగస్టు 21, (జనంసాక్షి) :** మండల కేంద్రమైన న్యాల్ కల్‌లో పారిశుధ్యం పై గ్రామ పంచాయతీ అధికారులు దృష్టి సారించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రామంలోని ప్రధాన వీధులు, ప్రభుత్వ సంస్థల కార్యాలయాల ఆవరణల ప్రదేశాలు, జనసంచార ప్రదేశాల వద్ద పారిశుద్ధ్యం లోపించడంతో స్థానిక ప్రజానికం అసహానానికి గురయ్యారు. ఎంపీఓ సౌజన్య, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనరాజ్ లు పారిశు ధ్యం పై దృష్టి సారించారు. గత రెండు, మూడు రోజులుగా. గ్రామ పంచా యతీ పారిశుద్ధ్య కార్మికులతో గ్రామంలోని పలు వీధుల్లో పేరుక పోయిన చెత్తను, ముళ్ళ పొదలు, మురుగు కాలువల్లో పేరుకు పోయిన తొలగించి మెరుగుపరిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ, అంగన్వాడీ కేంద్రాలు, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆర్టీసీ ప్రాంగణం, తదితర కాలనీలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచారు. త్వరలోనే గ్రామంలోని పలు కాలనీలో పేరుకుపోయిన చెత్త, చెదారని తొలగించి స్థానిక ప్రజానీకం అంటు రోగాల బారిన పడకుండా చర్యలు చేపడతామని గ్రామ పంచాయతీ అధికారి ధనరాజ్ పేర్కొన్నారు. స్థానిక ప్రజానికం చెత్తను జనసం చార ప్రదేశాల్లో వేయకుండా బుట్టలో నిలువ ఉంచిన అనంతరం చెత్తను ట్రాలీలో వేయాలని సూచించారు. గ్రామంలో మెరుగైన పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని కార్యదర్శి కోరారు.

## న్యూ వాసు మోటార్స్ యజమాని అరెస్ట్



**మెదక్, ఆగస్టు 21 (జనంసాక్షి):** మెదక్ టౌన్ వాసు మోటార్స్ యజమాని బందా నరేందర్ నకిలీ ఇన్సూరెన్స్ పేపర్లు ఇచ్చిన సంఘటనలో గురువారం అరెస్టు అయ్యారు. 2022 సంవత్సరంలో హవే లీ ఘనపూర్ మండలానికి చెందిన నర్ర సంతోష్ అనే వ్యక్తికి న్యూ వాసు మోటార్స్ అధినేత నరేందర్ తన బైక్ షోరూమ్‌లో ఒక బైక్‌ను విక్రయించాడు. ఆ బైక్‌కు టాటా ఏఐజి ఇన్సూ రెన్స్ ఇచ్చినట్లు చూపించాడు. నర్ర సంతోష్ ఆ బైక్‌తో కామారెడ్డి జిల్లా లింగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమా దంలో ఒకరు మృతి చెందారు. మరణించిన వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బు రావడానికి నర్ర సంతోష్ తన వద్ద ఉన్న టాటా ఏఐజి ఇన్సూరెన్స్ కాపీ ని సమర్పించాడు. కానీ కంపెనీ దానిని పరిశీలించగా, ఆ ఇన్సూరెన్స్ కాపీ నకిలీ అని తేలింది. దీనిపై టాటా ఏఐజి కంపెనీ మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. క్రైమ్ నెంబర్ 282/2025 కింద ఐపీసీ సెక్షన్లు 406, 420, 468, 471 ప్రకారం కేసు నమోదు చేశారు. దీనిపై విచారణ జరిపి నిజమని తేలడంతో వాసు మోటార్స్ యజమాని బందా నరేందర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలి

- జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్

**జడ్చర్ల, ఆగస్టు 21 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టి.ఎల్.ఎం) మేళాను జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, ఉపాధ్యాయులు తరగతి గదుల్లో వివిధ రకాల బోధనా పరికరాలను టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించాల్సిన అవసరం ఉందని, విద్యార్థులు చదువుపై ఆసక్తి కనబరిచి, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించు కోవడానికి టి.ఎల్.ఎం ముఖ్యమైన సాధనమని, ఉపాధ్యాయులు తీసుకువచ్చిన వినూత్నమైన బోధనా పరికరాలను పరిశీలించి, వాటి ప్రాధాన్యతను విద్యా రంగంలో ఉపయోగాలను వివరించారు. టి.ఎల్.ఎం ద్వారా క్లిష్టమైన పాఠాలను సులభతరం చేసి, విద్యార్థులకు చక్కగా అర్థమయ్యే విధంగా బోధించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. మేళాలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతతో రూపొందించిన సైన్స్, గణితం, తెలుగు, ఇంగ్లీష్, సామాజిక శాస్త్రాల బోధన



కోసం ప్రత్యేకమైన పరికరాలను ప్రదర్శించారు. వాటిని చూసి డిఇఓ సంతోషం వ్యక్తం చేసి, ప్రతిభా వంతులైన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్మన్ జ్యోతి , ఏఎంఓ దుంకుడు శ్రీనివాసులు, మండల విద్యాధికారి మంజులా దేవి, ఎంఎల్ ఓ జగదీష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ లక్ష్మి, అనంతప్ప, మారేపల్లి శ్రీనివాసులు, యుగంధర్, వెంకటరెడ్డి, మల్లయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు తాహేర్, సునీల్, గోవింద్ నాయక్, యుగంధర్ రెడ్డి, బాబు నాయుడు, సుధాకర్ రెడ్డి, సురేంద్రనాథ్, శ్రీనివాస్, మధు, కారంగి కృష్ణ, సత్యం, రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేళాను విజయవంతం చేశారు. జిల్లాకు ఎంపికైన విజేతలకు పురస్కారం అందించారు. నాయకులు కోనేటి నరసింహులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత వైఖరి వల్లనే తెలంగాణకు యూరియా కొరత

- చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశ్



**చేర్యాల ఆగస్టు 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రానికి హక్కుగా రావాల్సి న 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం కావాలనే కుట్రలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలలో నమ్మకం సన్న గిల్లెలా చేస్తూ కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసిందని చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లే శ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రము నుంచి గెలిచిన 8మంది బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా తెలంగాణ రైతులు యూరియా కోసం హరిగోసలు పడుతుంటే వారికి కనబడటం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు  పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ధర్నా చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరి యాను తక్షణమే సరఫరా చేస్తాం అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ పై ఎంత ప్రేమ ఉందో స్పష్టంగా కనిపిస్తుం దని విమర్శించారు.

## వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పోస్ట్ మ్యాన్

**మొగుడంపల్లి,ఆగస్టు 21 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పోస్ట్ మ్యాన్ అజయ్ వీధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నాడంటూ కొత్త ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అవి తమ చేతికి ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూపులు ఉంటాయి. బ్యాంక్ పాస్ బుక్ లు,బీమా పత్రాలు, ఇతర ముఖ్యమైన ప్రభుత్వ నోటీసులు సైతం పోస్టల్ ద్వారానే ఇంటి చిరునామాకు చేరుకుంటాయి . అయితే నిర్ణీత సమయం దాటినా తమకు అందాల్సిన పత్రాలు రాకపోవడంతో  ఆగ్రహించిన గ్రామస్తులు. పత్రాల కోసం పోస్ట్ మ్యాన్  ను అడిగితే రాలేదు అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడన్ని, తనకు ఫోన్ చేసి అడగగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ నేను ఫోన్ లిఫ్ట్ చేయను ఎవరికి చెప్పుకుంటారో చెప్పు కోండి ఏం చేస్తారో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తున్నాడని  స్థానికులు ఆరోపిస్తున్నారు.ఏటీఎం కార్డులు అందక బ్యాంకు లాగాదేవిలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అదేవిధంగా ఆధార్,పాన్ కార్డులు రాకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోక పోవడం ఇతర ముఖ్యమైన పనులకు అటంకాలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు వాపోయారు. దీనిపై గ్రామస్తులు ఆగ్రహంతో అతడిని ప్రశ్నించగా. నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో  జహీరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తపాల శాఖ నిర్లక్ష్యపు  ఉద్యోగిపై కఠిన చర్యలు తీసు కోవాలని బాధితులకు  న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులుగా

- అనిల్ కుమార్



**మెదక్, ఆగస్టు 21 (జనంసాక్షి):** జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులుగా అనిల్ కుమార్ మరాటి గురువారం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు అనిల్ కుమార్ మరాఠి మాట్లాడుతూ ట్రెజరీ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సిబ్బందితో సమన్వయంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ మరాఠీ కి ఖజానా శాఖ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కోశాధికారి ఎస్ వేణుగోపాల్, జూనియర్ అకౌంటెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పేట మున్సిపల్ కమిషనర్‌గా  టీ.శివాజీ



**సదాశివపేట ఆగస్ట్ 21 (జనంసాక్షి):** సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌గా టి.శివాజీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల మున్సి పల్ కార్పొరేషన్ నుండి బదిలీపై పేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా వచ్చారు. ఈ సందర్భంగా సదాశివపేట నూతన మున్సిపల్ కమిషనర్ టి.శివాజీకి అధికా రులు, మున్సిపల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. నిన్నటి వరకు సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఉమా  గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ అయి వెళ్లారు.

## తూర్పు గార్లపాడులో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**రాజోలి, ఆగస్టు 21 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు రైతువేదిక కార్యాలయంలో గురువారం ఎంఆర్ఐ మద్దిలేటి ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గోపాల్ రెడ్డి మాట్లాడుతూ..కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన లబ్ధిదారులు ఏండ్ల తరబడి ఎదురు చూడగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రజా ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులంతా ప్రజా ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఇంద్రయ్య, రేషన్ డీలర్ సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి : భాజపా




**పాపన్నపేట,ఆగస్టు 21(జనంసాక్షి) :** పాపన్నపేట మండలంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ సతీష్ కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కొత్తపల్లి వంతెన వద్ద తారు రోడ్డు,రామతీర్థం వంతెన వద్ద అనుసంధాన రోడ్డు,ఏడుపాయలలో సైడ్ గ్రిల్స్,దేవస్థాన పరిసరాల్లో,ఆయా గ్రామాల్లో వీధి దీపాలు,పారిశుద్ధ్య నిర్వహణ సరిగా నిర్వహించాలన్నారు. చిత్రియాల నుండి నామపూర్ మీదుగా పాపన్నపేట వరకు తారు రోడ్డు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,జిల్లా నాయకులు బికొండ రాములు,నాయకులు నాగభూషణం,పాల్గొన్నారు .

## శని అమావాస్యకు సప్తపురి శనిఘాట్ ముస్తాబు



**ఝరాసంగం, ఆగస్టు 21 (జనంసాక్షి):** అమావాస్య సందర్భంగా శ్రీ శనీశ్వరుని ఆలయలు ముస్తాబు అవుతు న్నాయి. ఝరాసంగం మండల పరిధిలోని ఏడాకు లపల్లి సప్తపురి శనిఘాట్ శనీశ్వరాలయంలో శనివారం శని అమా వాస్య నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేశారు.సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక ,మహా రాష్ట్రలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది.శని అమా వాస్యను పురస్కరించుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ రకాల పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో భాగంగా ఆలయ ఆవరణలో నిత్య పూజలతో పాటు శని మహాయజ్ఞం 1108 కలశ ములతో తైలాభిషేకం,భక్తులే స్వయంగా అభిషేకం చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## పూర్వప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి

- ఎంఈఓ సురేష్



**మల్దకల్ ఆగస్టు 21(జనంసాక్షి):** రాష్ట్ర,జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారంమల్దకల్ మండల పరిధిలోని ఉలిగేపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ  ఎంఈఓ సురేష్ ప్రారంభించారు.మండలములో ఉలిగేపల్లి,నాగర్ దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలలలో  పూర్వ ప్రాథమిక తరగతులు  (ప్రీ ప్రైమరీ సెక్షన్స్) ప్రారంభించుటకు  అనుమతులు మం జూరి చేశారు.ఇందులో భాగముగా ఒక ఉపాధ్యాయురాలని,ఒక ఆయా ను,నియమించుకోవాలి త్వరలోనే జిల్లా కమిటీ ద్వారా వారిని నియమి ంచుకోవడం జరుగుతుంది.పూర్వ ప్రాథమిక విద్యను కూడా బలోపేతం చేయడము కొరకు ముందుగా  పాఠశాలలో ఈ సంవత్సరము పూర్వ ప్రాథమిక తరగ॑తులను ప్రారంభించడం జరుగుతుందని మండల విద్యాధికారి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమములో సముదాయ  ప్రధానో పాధ్యా యులు ఉలిగేపల్లిపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు  పాల్గొన్నారు.

## ఎరువుల కోసం ఆందోళన వద్దు : ఏవో



**పాపన్నపేట,ఆగస్టు 21 (జనంసాక్షి) :** యూరియా కోసం మండల రైతులు ఆందోళన చెందవద్దని పాపన్నపేట మండల వ్యవసాయ అధికారి నాగమాధురి పేర్కొన్నారు. యూరియా ఎరువులు సరిపడ ఉన్నాయని,రైతులు తమ పంటలకు అవసరం మేరకు దశల వారీగా కొనుగోలు చేయాలని సూచించారు. కర్షకులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాలతో వ్యవసాయ శాఖ,పాలన యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య గౌరవ సలహాదారుగా రవీంద్ర శర్మ

**తూప్రాన్ ఆగస్టు 21(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య గౌరవ సలహదారుగా, శత చండీయాగ కర్త, దేవి ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ ను నియమించినట్లు శ బ్రాహ్మణ సేవా సమాఖ్య గౌరవాధ్యక్షులు మోటుకూరు రామేశ్వరావు తెలిపారు. ఈ పదవి 2028 వరకు ఉంటుందని తెలిపారు తాను చేస్తున్న సేవను గుర్తించి పదవిని అప్పజెప్పినందుకు ప్రాత కార్యవర్గానికి కృతజ్ఞతలు రవీంద్ర శర్మ తెలిపారు.

## పనుల జాతరలో అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు ప్రారంభించాలి



**మానవపాడు, ఆగస్టు 21 (జనం సాక్షి ) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని.. పనుల జాతరలో భాగంగా అన్ని గ్రామపంచాయతీలలో పనులను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలను ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో రాఘవ గురువారం తెలిపారు. పనుల జాతరలో భాగంగా మండల పరిధిలోని చంద్రశేఖర్ నగర్‌లో క్యాటిల్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అలంపూర్ శాసనసభ్యులు విజయుడు హాజరవుతారని తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. కోళ్ల షెడ్ల నిర్మాణం, గొర్రెల మేకల షెడ్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, పశువుల కొట్టాలు, నీటి నిల్వ కుంటల నిర్మాణం, నర్సరీల పెంపకం, కమిటీ హాల్స్, అంతర్గత సిసి రోడ్డు నిర్మాణంలు, రోడ్ల నిర్మాణం, స్వచ్ఛ భారత్ మిషన్ జాతర పనులలో పనులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## నివాళి



**శ్రీరంగాపూర్, ఆగస్టు 21 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల్ జానంపేట గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేఖరి గుంటి వేణుగోపాల్ మాతృమూర్తి గురువారం రోజు స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు డి మాధవరావు జిల్లా హెల్త్ కన్వీనర్ నీరుగంటి వెంకటేష్ గౌడ్ పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలం విలేకరుల బృందం మృతురాలి స్వస్థలం అయినా జానంపేట గ్రామానికి వెళ్లి ఆమెకు పూలమాలలు వేసి నివాళులర్పించి వేణుగోపాలను పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగస్వామి నాయుడు, బాలరాజు, డాక్టర్ భాష, శివసాగర్, హరీష్ గౌడ్, నరేష్ గౌడ్, నారాయణ, బి శ్రీనివాసులు మోహన్ చారి, బి రమేష్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పీయార్టీయు టీఎస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**శ్రీరంగాపూర్ ఆగస్టు 21( జనం సాక్షి ) :** సెప్టెంబర్1, 2025 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా పీయార్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శి నాయిని విష్ణువర్ధన్ నాయుడు గార్ల ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల వనరుల కేంద్రంలో భోజన విరామ సమయంలో ముఖ్య అతిథులు, యూనియన్ బాధ్యుల చేతుల మీదుగా మహాధర్నా పోస్టర్ను ఘనంగా ఘనంగా ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ మండలకాంప్లెక్స ప్రధానోపాధ్యాయులు నాగేంద్రం గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచంద్రయ్య , శివశంకర్ యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయంత్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు నరేష్ , సుధాకర్ , మండల కార్యవర్గ సభ్యులు దామోదర్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల లెక్చరర్లు, జూనియర్ అసిస్టెంట్లు మరియు ప్రాథమిక కార్యకర్తలు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్‌కు సన్మానం



**మానవపాడు, ఆగస్టు 21 (జనం సాక్షి ) :** మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళకి సంబంధించిన నగదు. లబ్ధిదారుల ఖాతాలో జమ కావడంతో గురువారం అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి రామాచారి, ఉండవల్లి మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు యాదవ్, గోవిందు, శాలు, ఉపేంద్ర గౌడ్, పురుషోత్తం రావు,సాయి ప్రకాష్ చారి, పుల్లన్న,మరియు కంచుపాడు గ్రామస్థులు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రామాచారి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ నాయకత్వంలో అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## సి.యం.ఆర్ ధాన్యంను నిర్దేశిత సమయంలోగా డెలివరీ చేయాలి



**మహబూబ్ నగర్, ఆగస్టు 21 (జనంసాక్షి) :** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ కలెక్టర్ ఛాంబర్ లో వానాకాలం 2024-25 సి .ఏం.ఆర్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లను ఆదేశించారు. వానాకాలం 2024-25 ధాన్యం గడువు సెప్టెంబర్ 12 వరకు భారత ప్రభుత్వం పొడిగించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ సీజన్ లో 72105 మెట్రిక్ టన్నులు బియ్యం డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 59,306 మెట్రి టన్నుల కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని అంటే 82% డెలివరీ చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 12800 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని నిర్దేశిత గడువులోపు డెలివరీ చేయాలని ఆయన సూచించారు. సి.ఎం.ఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందని ఆయన అన్నారు. సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు. ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎ. రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ డీ టీలు, మిల్లర్లు పాల్గొన్నారు.

## కృష్ణ నది పరివాహక ప్రాంతం పరిశీలించిన అధికారులు



**కృష్ణ, ఆగస్టు 21 (జనం సాక్షి):** కృష్ణ నది ఉదృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా గుడేబల్లూర్ గ్రామ శివారులో వాసు నగర్,కృష్ణ తదితర గ్రామాలను తహశీల్దార్, ఎస్సై ఇతర అధికారులు నది పరివాహక ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సమయం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ మండల తహశీల్దార్ శ్రీనివాసులు, కృష్ణ ఎస్సై నవిద్ సూచించారు.నది పరివాహక ప్రాంతాల్లో నీ ప్రజలు నది వైపు వెళ్లవద్దని మత్స్య కారులు చేపలు పట్టేందుకు అసలు వెళ్లవద్దని తెలిపారు.అనుకొని సంఘటనలు ఏమైనా జరిగితే వెంటనే అధికారులకు తెలపాలని సూచించారు. ఇరిగేషన్ ఏఇఈ ,అధికారులు, గిర్దావరి శ్రీనివాస్ గౌడ్, రఘు, తదితరులు, పాల్గొన్నారు

## మహేష్ అత్యాయత్నం కేసులో నిందితులు అరెస్ట్

**మల్దకల్ ఆగస్టు 21 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామానికి చెందిన పౌర హక్కుల నేత మహేష్ అత్యాయత్నం కేసులో గురువారము నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు గద్వాల్ డిఎస్పి మొగిలయ్య తెలిపారు.ఈ కేసులో నిందితులుగా ఉన్న నీలిబీసన్న,నీలిపాండు ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈనెల 18న గ్రామంలోని హెూటల్ దగ్గరజరిగిన ఈ సంఘటనలో భూతగాదాలు,పాత కక్షలు కారణంగా మహేష్ పై కత్తిపోట్లతో పొడిచారు.ఈ కేసుల్లో ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## నిరుపేదలకు తలసాని అనిల్ రెడ్డి ఆర్థిక సాయం

**ఉర్కొండ ఆగస్టు 21, ( జనం సాక్షి ) :** ఊర్కొండ మండలం: బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన గంగపురం ఇస్తారమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది, ఈ విషయన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం 5000/- రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోక్తాల చంద్రశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు తాడేం అంజనేయులు, తాడేం వెంకటయ్య, రాజు, రామస్వామి, శాంతయ్య, జంగయ్య, మన్యం, ఇస్తారయ్య, తదితరులు పాల్గొన్నారు.




## జానంపేట గ్రామ నివాసికి డాక్టరేట్ డిగ్రీ పట్టా

**శ్రీరంగాపూర్ ఆగస్టు 21 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని జానంపేట గ్రామ నివాసి అయిన యు. శంకర్ ఇటీవల 2024 సంవత్సరం చివర్లో పి హెచ్ డి ని తెలంగాణలో ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేయగా 19.08.2025 నాడు ఉస్మానియా యూనివర్సిటీ తన 84 వ స్నాతకోత్సవం కార్యక్రమంలో పి హెచ్ డి డిగ్రీ నీ ఇస్రో చైర్మన్ వి నారాయణన్ మరియు యూనివర్సిటీ ఉపకులపతి రాములు మొలుగారం కలిసి అందజేశారు. పి హెచ్ డి డిగ్రీ నీ అందుకోవడం ద్వారా జీవితంలో ఒక మైలు రాయిని చేరుకోవడం గా భావిస్తున్నట్టు మరియు నా ఈ చదువులు చిన్నప్పటి నుంచి ఎంతో కష్టాలను అనుభవించి సహకరించిన తల్లిదండ్రులకు మరియు గురువులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. శంకర్ ప్రస్తుతం పానగల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో ఎకనామిక్స్ లెక్చరర్ గా పని చేస్తున్నారు. తోటి అధ్యాపకునికి పి హెచ్ డి డిగ్రీ అవార్డు అవ్వడం తో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సహచర అధ్యాపకులు ఉద్యోగులు సంతొషం వ్యక్తం చేశారు .

## రౌడీ షీటర్లు మారండి.. మంచిగా బతకండి : ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో ఆగస్టు 21 జనంసాక్షి :** రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేయడం, పదే పదే ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న రౌడీలు సమాజంలో మంచి నడవడికతో జీవిస్తూ అందరి ఆదరణ గౌరవాన్ని పొందాలని,జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలోని నేర చరిత్ర కలిగిన 106 మంది రౌడీషీటర్లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి,తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి నడవడికతో బ్రతకాలని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరస్థులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యం అని నేరస్థులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని మొండిగా ఉండి, తమ పాత పద్ధతులను వదులుకోని వారి మీద అదేవిధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్



(పిడి యాక్ట్) నమోదు చేస్తామని హెచ్చరించారు.నేరం చేసే ముందు, మీరు మీ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి, షీటర్లు మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదా పడినట్లయితే, వారి సీట్లు తొలగించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.భవిష్యత్తులో నేర చరిత్ర ఉన్నా వ్యక్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండాతమ కుటుంబ సభ్యులతో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.అలాగే ఏదైనా ,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు. ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రానున్న పండుగల సందర్భంగా జిల్లా పరిధిలో ఎలాంటి మతపరమైన గొడవలు, అమాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు పోలీసు సిబ్బంది రౌడీషీటర్స్, తదితరులు పాల్గొన్నారు.

